
అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

# సొంతగూటికి గజ్జెల

బీఆర్ఎస్ లో చేరిన జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు


మంగళవారం, 23, జూన్ 2026 | సంపుటి : 03 | సంచిక : 130 | పేజీలు : 05 | వెల ₹5


# డైపర్ రెడ్డి జాగ్రత్త

## పరకాల ఎమ్మెల్యే రేవూరిపై ఎమ్మెల్సీ పోచంపల్లి ఫైర్



- పిచ్చిపిచ్చిగా మాట్లాడితే నిన్ను పిచ్చాసుపత్రిలో వేస్తారని మండిపాటు
- వచ్చే కమిషన్ ఆగిపోయిందనే నాపై చల్లాపై పగబట్టాడని ధ్వజం
- నీ అవినీతి, దుర్మార్గాలన్నీ తెలుసు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని వార్నింగ్
- ఎమ్మెల్యే పీఏ పది శాతం కమీషన్లు దొబ్బుతున్నాడని ఆరోపణ
- మా నాయకుడి బర్త్ డే కార్యక్రమం కోసం మేము కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టామని స్పష్టం

అక్షరదర్బార్, దామెర:

"పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వయసు పైబడింది కానీ బుద్ధి రాలేదు. ఆయన్ను ఇప్పుడు పరకాలలో 'డైపర్ రెడ్డి' అని పిలుస్తున్నారు. వయసుకు తగ్గట్టు మాట్లాడకపోతే ప్రజలు పిచ్చాసుపత్రిలో వేస్తారు, నియోజకవర్గం నుంచి తరిమి తరిమి కొడతారు" అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం దామెర మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జరిగిన పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నడికూడ మండల పర్యటనలో ఎమ్మెల్యే రేవూరి తనపై, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై చేసిన అవినీతి ఆరోపణలను పోచంపల్లి తీవ్రంగా ఖండించారు.



# దూసుకొచ్చిన మృత్యువు

- బొగ్గు లారీ ఢీకొని డీటీఓ వెంకన్న మృతి
- అతివేగం, నిర్లక్ష్యం కారణమని అధికారుల వెల్లడి
- ఓవర్ లోడ్ కూడా కారణమని ఆరోపణలు
- వెంకన్న మృతి ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం
- విచారణకు ఆదేశాలు.. విచారణ అధికారిగా చంద్రశేఖర్ గౌడ్
- డీటీఓ దుర్మరణంతో విషాదం.. ప్రముఖుల నివాళులు

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్ : విధి నిర్వహణలో ఉన్న భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) ఎం వెంకన్న దుర్మరణం చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. భూపాలపల్లి– పరకాల ప్రధాన రహదారిపై గణపురం మండలం చెల్పూర్ వద్ద ఉన్న ఆర్టీఓ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అతివేగంగా వచ్చిన బొగ్గు టిప్పర్ లారీ ఢీకొనడంతో డీటీఓ వెంకన్న సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే రవాణా శాఖ సిబ్బంది స్పందించి మృతదేహాన్ని భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల డీటీవో వెంకన్న నడుముపై నుండి వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన గణపురం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఇంటింటి సర్వేతో దొంగ ఓట్లకు అడ్డుకోండి
- పరకాల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు






# ప్రతి ఓటును కాపాడాలి

- బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..
- ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి
- ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్
- అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఎల్ఏ శిక్షణ సదస్సు



## ఉద్యమ గాయని రేపాల గౌతమిని ఆదుకోవాలి

అక్షరదర్బార్, చిట్యాల : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన చిట్యాల మండలం నైన్‌పాక గ్రామానికి చెందిన నిరుపేద ఉద్యమ గాయని రేపాల గౌతమిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. చిన్న వయసులోనే కాలుకు గజ్జె కట్టి, ధూంధాం వేదికలపై ఆంధ్ర వలసవాదుల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ ఎన్నో పాటలు పాడిన గౌతమి.. అనేక ప్రశంసలు, మెమొంటోలు అందుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కే. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ స్పందించి 'తెలంగాణ సాంస్కృతిక సారథి'లో ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేస్తోంది.

## డ్రగ్స్ బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

○ ఎస్ఐ సతీష్

అక్షరదర్బార్, చిట్యాల : విద్యార్థులు క్షణికానందం కోసం డ్రగ్స్ వంటి అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మోడల్ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుపై దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన పోస్టర్లను విడుదల చేశారు.

## జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

అక్షరదర్బార్, మల్హర్ : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ఇన్‌ఛార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. మల్హర్‌రావు మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ.. 'గో టు విలేజ్' కార్యక్రమంలో భాగంగా నాయకులంతా గ్రామాల్లో పర్యటించి యువతను చైతన్యపరచాలన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను జాతి బిడ్డలకు చేరవేయడానికి ప్రతి గ్రామంలో జెండాలు ఆవిష్కరించి చైతన్య సమావేశాలు నిర్వహించాలని కోరారు.



# డైపర్ రెడ్డి జాగ్రత్త

## పరకాల ఎమ్మెల్యే రేవూరిపై ఎమ్మెల్సీ పోచంపల్లి ఫైర్

**పిచ్చిపిచ్చిగా మాట్లాడితే నిన్ను పిచ్చాసుపత్రిలో వేస్తారని మండిపాటు**

**వచ్చే కమిషన్ ఆగిపోయిందనే నాపై చల్లాపై పగబట్టాడని ధ్వజం**

**నీ అవినీతి, దుర్మార్గాలన్నీ తెలుసు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని వార్నింగ్**

**ఎమ్మెల్యే పీఏ పది శాతం కమీషన్లు దొబ్బుతున్నాడని ఆరోపణ**

**మా నాయకుడి బర్త్ డే కార్యక్రమం కోసం మేము కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టామని స్పష్టం**



అక్షరదర్బార్, దామెర : డైపర్ రెడ్డి జాగ్రత్త. ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చెయ్. పరకాల ప్రజలు నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ప్రజలు నిన్ను పిచ్చాసుపత్రిలో వేస్తారని ఆయన రేవూరికి వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం నడికూడా మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఓ సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వారు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, చేసిన పాపాలను కడిగేసుకోవడానికే మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యే రేవూరి ఆరోపణలపై ఎమ్మెల్సీ పోచంపల్లి స్పందించారు. సోమవారం దామెర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పరకాల నియోజకవర్గ సమావేశం జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరైన ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై, ఆయన పీఏ పైనా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోచంపల్లి ఏమన్నారు అంటే ఆయన మాటల్లో.. నేను, ధర్మారెడ్డి ఇద్దరం కలిసి ప్రతి గ్రామంలో తిరిగి కుట్టు మిషన్ ఇచ్చిన వారికి పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏ విధంగా వచ్చింది, ఆరోజు కేసీఆర్ కష్టపడింది, ధర్మారెడ్డి 1350 ఎకరాలు సేకరించింది, దేశ విదేశాల్లో కేటీఆర్ పర్యటించి కంపెనీలు తీసుకొచ్చిన విషయాన్ని వివరిస్తున్నం. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో లక్ష ఉద్యోగాలు ప్రత్యక్షంగా, మరో రెండు మూడు లక్షల ఉద్యోగాలు పరోక్షంగా ఎలా వస్తాయనేది చెప్పాం. అలాగే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా వాళ్లకు వివరించాం. అయితే ఆయన పరకాల ఎమ్మెల్యే ఆట. ఆయన పేరు రేవూరి ప్రకాష్ రెడ్డి అట. అయితే ఆయన్ను ఇప్పుడు పరకాలలో ముద్దుగా రేవూరి ప్రకాష్ రెడ్డి అంటలేరు. డైపర్ రెడ్డి అంటున్నరు.

రేవూరి డైపర్ రెడ్డి అంటున్నరు. ఆయన ఇష్టం వచ్చినట్టు ధర్మారెడ్డి, నేను గ్రామాల్లో పర్యటిస్తే ధర్మారెడ్డిని, నన్ను వ్యక్తిగతంగా చాలా ఘోరమైన మాటలు మాట్లాడాడు. ..కిందికి డైపర్ వచ్చింది గాని వయస్సు మరిచిపోయి మాట్లాడుతున్నాడు. మరి ఆ డైపర్ల దోమలు చొచ్చినయో, ఈగలు చొచ్చినయో, చీమలు చొచ్చినయో, మరి కింద గిరగిర అంటుందేమో పిచ్చిపిచ్చిగా మాట్లాడిండు. కానీ మేము ఒకటే చెప్తున్నం. వయసుకు తగ్గట్టు మాట్లాడు. ఈసారి గనక పిచ్చిపిచ్చిగా మాట్లాడితే నిన్ను పిచ్చాసుపత్రిలో వేస్తరు. ఇక్కడి నుంచి పరకాల ప్రజలు నిన్ను తరిమి తరిమి కొడతరు. మరొకసారి గుర్తు చేస్తున్నాం. ధర్మరెడ్డి కంటే నువ్వేమి అభివృద్ధి చేసినవ్. ఏం కార్యక్రమాలు తీసుకొచ్చినవో చెప్పు. దమ్ముంటే చర్చకు వచ్చి ధర్మారెడ్డితో మాట్లాడు. మా నాయకుడి బర్త్ డే కార్యక్రమం కోసం మేము కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాం. నీ గురించి మాట్లాడలేదు. మీ పార్టీ గురించి మాట్లాడలేదు. మేము చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ తిరిగినం. అయినా మమ్మల్ని వ్యక్తిగతంగా చాలా ఘోరంగా మాట్లాడినవు. నీ వయసు చూసుకోకుండా మాట్లాడావు. నా తండ్రి లాంటి వయసోడివి నువు. నన్ను ధర్మారెడ్డిని పట్టుకుని వ్యక్తిగతంగా మాట్లాడినవు. మేము చేసే మంచి పనులు ప్రజలకు తెలుసు కాబట్టి ఆ విధంగా చెబుతున్నం మేం. డైపర్ రెడ్డి జాగ్రత్త.

### మాపై పగ ఎందుకంటే..

నా మీద, ధర్మారెడ్డి మీద రేవూరి ప్రకాష్ రెడ్డికి ఎందుకు కోపం వచ్చిందని ఆలోచిస్తే మా కేటీఆర్ గత జులై 27న వరంగల్ లో పర్యటించారు. ఆ సమయంలో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో రూ.125 కోట్లతో టెండర్ చేశారు. వరద వస్తుందని, నీరు నిలుస్తుందని ఒక దొంగ జీవో తీసుకొచ్చి రూ.125 ,కోట్లతో టెండర్ పెట్టారు. అయిపోయింది. ఆ టెండర్ అగ్రిమెంట్ కు పోయేసరికి రూ.250 కోట్లకు చేరింది. నేను కేటీఆర్ దృష్టికి ఆ విషయాన్ని తీసుకెళ్లగా కేటీఆర్ ఆరోజు తన పర్యటనలో మాట్లాడుతూ దోచుకుంటున్నందున ఈ టెండర్ అంశంపై అంతు చూస్తానని అన్నారు. దాంతో అది ఆగిపోయింది. దాన్ని శ్రీనివాసరెడ్డి ఆపిచ్చిండని అనుకుని, నాకు వచ్చే పది పర్సెంట్ కమీషన్ రూ.25 కోట్లు పోయిందని చెప్పి ఆ కాంట్రాక్టర్ పైసలు ఇస్తాలేడట. రూ.125 కోట్లకే ఇస్తా కమీషన్ రూ.250 కోట్లకు నీనెలా ఇస్తానని ఆ కాంట్రాక్టర్ అంటున్నాడట. ఆ పని అయితలేదు. అక్కడే ఆగిపోయింది. లేదు లేదు నాకు రూ.25 కోట్లు ఇస్తేనే పని నడవనిస్తా, అది కేటీఆర్ ఆపించాడు నేనేం చేస్తానని ఎమ్మెల్యే రేవూరి అంటున్నాడట. ఆ కోపంతో నా మీద, ధర్మారెడ్డి మీద రేవూరి పగపట్టాడు.

### పీఏ పది పర్సెంట్..

అట్లనే వాళ్ళ పీఏ ఉన్నడట. ధర్మారెడ్డి ఎమ్మెల్యే ఉన్నప్పుడు వివిధ అభివృద్ధి పనుల కోసం తెచ్చిన నిధులతో టెండర్లు చేయించాడు. అగ్రిమెంట్లు కూడా ధర్మన్ననే చేయించిండు. కానీ కమీషన్లు పీఏ దొబ్బుతున్నడు. ప్రతి గ్రామంలో ధర్మారెడ్డి చేసిన పనుల అగ్రిమెంట్లకు సంబంధించి వాళ్ల పీఏ 10 పర్సెంట్ కమీషన్ తీసుకుంటున్నడట. ఆ పీఏకు డైరీ ఉంటదట. ఆ డైరీలో రాసుకుంటాడట. 10 శాతం ఇస్తేనే వర్క్ చేయనిస్తడట. కాబట్టి మాకు మీ అవినీతి తెలుసు. నీ నర్సంపేటలో నువ్వు చేసిన దుర్మార్గాలు అన్నీ తెలుసు. పెద్ది సుదర్శన్ రెడ్డి నిన్ను తరిమి కొడితే వరంగల్ కు పారిపోయినవు. అక్కడోల్లు వెళ్లగొడితే పరకాలకు వచ్చినవు. మల్ల ఇక్కడ నుంచి కూడా మా కార్యకర్తలు నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఒళ్ళు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా పని చేయాలని డైపర్ రెడ్డికి హెచ్చరిస్తున్నానని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## రూ.4 వేల కోట్ల ఇసుక దోపిడీపై సీబీఐ విచారణ జరపాలి

**బడే నాగజ్యోతి**



అక్షరదర్బార్, ములుగు : ములుగు జిల్లాలో జరుగుతున్న రూ. 4,000 కోట్ల అక్రమ ఇసుక రవాణాపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మేడారం జాతర అభివృద్ధి పనులలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు మంత్రి సీతక్కకు లేదని, దొంగ సర్టిఫికెట్లతో రాజకీయం చేసేవారు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు అవాస్తవమైతే మంత్రి సీతక్క ములుగు నడిబొడ్డున బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## నేటి నుంచి రైతు వేదికల్లో విత్తన మేళా



అక్షరదర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని అన్ని రైతు వేదికల్లో ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 'విత్తన మేళా' నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తెలిపారు. ఈ మేళాలో రైతులకు నాణ్యమైన, ధృవీకరించబడిన వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌కు అర్హత కలిగిన బిపిటి-5204, ఆర్ఎన్ఆర్-15048, కెఎన్ఎం-1638, జై శ్రీరామ్, హెచ్ఎమ్‌టి సోనాతో పాటు 7 రకాల సన్న వరి రకాలు లభిస్తాయని పేర్కొన్నారు. వీటితో పాటు నానో యూరియా, నానో డీఏపీ, పప్పుధాన్యాల విత్తనాలు కూడా అందుబాటులో ఉంటాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# కన్నకొడుకులు వదిలేసినా..

## వృద్ధ దంపతులకు అండగా నిలిచిన ఎస్సై

### దుగ్గొండి పోలీస్ స్టేషన్‌లో కుమారులకు కౌన్సిలింగ్ చేసి జీవనభృతి ఇప్పించిన రణధీర్ రెడ్డి

**అక్షర దర్బార్, దుగ్గొండి:**

నవమాసాలు మోసి కంటికి రెప్పలా పెంచి పెద్ద చేసిన కన్నకొడుకులు వృద్ధాప్యం రాగానే తమను నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోకపోవడంతో న్యాయం కోసం ఓ వృద్ధ దంపతులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. వృద్ధుల దీన స్థితిని చూసి చలించిపోయిన దుగ్గొండి సబ్ ఇన్‌స్పెక్టర్ రావుల రణధీర్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఆ దంపతుల కుమారులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చట్టపరమైన బాధ్యతలపై గట్టిగా కౌన్సిలింగ్ నిర్వహించారు. వృద్ధ దంపతుల రోజువారీ జీవనోపాధి కోసం, తలదాచుకునే గూడు కోసం కుమారుల వద్ద నుండి తక్షణమే కొంత




నగదును, నెలవారీ జీవనభృతిని వృద్ధులకు ఇప్పించి వారికి కొండంత అండగా నిలిచారు. కన్నవాళ్లే కనికరించని స్థితిలో ఎస్సై రణధీర్ రెడ్డి మానవతా దృక్పథంతో చొరవ చూపి తమకు బతకడానికి ధైర్యం ఇచ్చారని వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సై తక్షణ స్పందనపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బొమ్మాపూర్‌లో మత్తు పదార్థాలపై పోలీసుల అవగాహన సదస్సు

### వ్యసనాలకు దూరంగా ఉండి సమాచారం అందించాలి: ఎస్సై సాంబమూర్తి

అక్షర ధర్బార్, మహదేవపూర్: మహదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మాపూర్ గ్రామంలో మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహదేవపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సాంబమూర్తి హాజరై మాట్లాడుతూ.. యువత మరియు విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి ప్రాణాంతక మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా ఇలాంటి నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.




# అక్షరాస్యతలో మహిళలను నిరాశపరిచిన 'ఉల్లాస్' కార్యక్రమం

మొగుళ్లపల్లి మండలంలో నామమాత్రపు శిక్షణ.. నిధులు వృథా అయ్యాయని లబ్ధిదారుల ఆవేదన

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: నిరక్షరాస్యత నిర్మూలనే ఏకైక లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' కార్యక్రమం మొగుళ్లపల్లి మండలంలో నామమాత్రంగా మారి నిరక్షరాస్య మహిళలను తీవ్ర నిరాశకు గురిచేసింది. గ్రామీణ ప్రాంత మహిళలకు కనీస అక్షర జ్ఞానం నేర్పించి, చదవడం మరియు రాయడంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం వేలాది రూపాయల నిధులు ఖర్చు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా కేవలం ఒకరోజు మహిళలను కూర్చుండబెట్టి, ఫోటోలు దిగి, ఎలాంటి చదువు చెప్పకుండానే నిధులు వృథా చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. తమకు కనీసం పేరు రాయడం కూడా నేర్పలేదని మహిళలు వాపోతున్నారు. దీనిపై ఏపీఎం రమాదేవిని వివరణ కోరగా.. పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఎంఈఓ లింగాల కుమారస్వామి మాట్లాడుతూ.. వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచి ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

### పరకాలలో ఉపాధ్యాయులతో కలిసి మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ భారీ ర్యాలీ

అక్షరదర్బార్, పరకాల: ప్రైవేట్ బడుల కంటే ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అత్యంత బలమైన పునాది అని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు మద్దతుగా పట్టణంలో ప్రజలు, ఉపాధ్యాయులతో కలిసి సోమవారం నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల నైపుణ్యాల అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఉదయం పూట అల్పాహారం మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. పరకాల పట్టణ ప్రజలంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, వైస్ చైర్మన్ దివ్య విద్యాసాగర్, మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, అల్లే దశరథం, సుదమల్ల రమేష్, గూడెల్లి సదన్ కుమార్, పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చందుపట్ల రాఘవరెడ్డి, మంద నాగరాజు, పసుల రమేష్ పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల వలలో పడితే జీవితాలు నాశనం

### కొరికిశాల మోడల్ స్కూల్ సదస్సులో మొగుళ్లపల్లి ఎస్సై ముప్ప సురేష్ హెచ్చరిక

**అక్షర దర్బార్, మొగుళ్లపల్లి:**

యువతే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు మాదకద్రవ్యాల వలలో పడి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని మొగుళ్లపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ముప్పు సురేష్ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులంతా గంజాయి, గుట్కా, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి పెట్టి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు మరియు చట్టపరమైన చిక్కులను వివరించారు. డ్రగ్స్ విక్రయించినా, సేవించినా ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన శిక్షలు తప్పవన్నారు. పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయిస్తే వంద నంబర్‌కు డయల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు సైఫా సురేష్ జన్మదిన వేడుకలు

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### ప్రత్యేక పూజలు



అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు సైఫా సురేష్ నలభై ఐదవ జన్మదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి, సైఫా సురేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఉపసర్పంచుల సమస్యల సాధనకై 'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

### హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు శాయంపేటలో పిలుపు



అక్షర దర్బార్, శాయంపేట: తెలంగాణ రాష్ట్రంలోని ఉపసర్పంచుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాయంపేట మండల కేంద్రంలో హలో "ఉప సర్పంచ్ చలో హైదరాబాద్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు మస్కి కుమారస్వామి మరియు మండల ఉపసర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపసర్పంచులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల బలోపేతానికి తాము నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపసర్పంచులకు గౌరవ వేతనం పెంచాలని, అధికారిక గుర్తింపునివ్వాలని మరియు గ్రామాభివృద్ధి పనులలో తగిన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో తుదుం రాజు, సుమన్, లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

# భూ వివాదం నేపథ్యంలో ఘర్షణ

- అన్నపై తమ్ముడి దాడి
- గాయపడిన వ్యక్తి చిట్యాల ఆసుపత్రికి తరలింపు
- కేసు నమోదు చేసిన ఎస్సై ముప్ప సురేష్

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో జరిగిన ఘర్షణలో కొప్పుల మల్లయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కొంతకాలంగా అన్నదమ్ముల మధ్య సాగుతున్న భూమి వివాదం కారణంగా, తన సోదరుడు కొప్పుల సమ్మయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు ఏకమై తనపై మరియు తన భార్యపై కర్రలతో దారుణంగా దాడి చేశారని బాధితుడు మల్లయ్య పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఘర్షణలో తీవ్రంగా గాయపడిన మల్లయ్యను స్థానికులు పది సున్నా ఎనిమిది (108) అంబులెన్స్ ద్వారా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తక్షణ చికిత్స కోసం తరలించారు. ఈ ఘోర ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మొగుళ్లపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ముప్పు సురేష్ వెల్లడించారు.

# గ్రామసభ తీర్మానం లేకుండానే ఓడీఎఫ్ నిధుల ఖర్చుపై డీపీవోకు ఫిర్యాదు

**పలుగుల గ్రామంలో నిబంధనల ఉల్లంఘనపై వార్డు సభ్యుల ఆగ్రహం**

**సమగ్ర విచారణకు డిమాండ్**


అక్షర దర్బార్, కాళేశ్వరం: మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామంలో ఓడీఎఫ్ నిధుల వ్యయానికి సంబంధించి ఎలాంటి గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించకుండా, పాలకవర్గ అధికారిక తీర్మానం లేకుండానే నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేశారని ఆరోపిస్తూ వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి (డీపీవో) సోమవారం అధికారికంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో చేపట్టిన పలు పనులకు సంబంధించి పంచాయతీ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి నిధులను వినియోగించారని, ఇందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరాలపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డీపీవోకు అందజేసిన వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వార్డు సభ్యులు రంగం వెంకటమ్మ, కొట్టె రాజయ్య, జల్లాల సంతోష్, నిట్టూరి రమేష్, నిట్టూరి రమాదేవి రమేష్ ఉన్నారు.



# దివంగత డ్రాయింగ్ టీచర్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం

- ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది ఆధ్వర్యంలో పరామర్శ
- రెండు నిమిషాలు మౌనం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ, కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన రేణిగుంట్ల చందర్ కుటుంబ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) సిబ్బంది బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది తమ సొంత చందాలతో సేకరించిన యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగళి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చందర్ ఎంతో అంకితభావంతో పనిచేసి పిల్లల్లో కళలపై మక్కువ పెంచారన్నారు. వారి కుటుంబానికి తమ వంతు సాయంగా ఈ మొత్తాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, కుమారస్వామి, ప్రవీణ్, అనిల్, రాజు, శ్రీకళ, ఎంఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి పాల్గొన్నారు.



# మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఇంటింటి సర్వేతో దొంగ ఓట్లకు అడ్డుకోండి
- పరకాల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**అక్షరదర్బార్, దామెర:**

రాష్ట్రంలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. రైతులకు రైతుబంధు నిలిపివేసి 'రాహుల్ బంధు' కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని, వరంగల్ ప్రాంతానికి పునర్వైభవం తీసుకొచ్చే లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. పార్టీ నాయకులు ప్రజల మధ్య ఉండి



బీఆర్ఎస్ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. "నేను సాఫ్ట్‌వేర్ కాదు.. హార్డ్‌వేర్‌ను" అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.

## విజయవంతం చేయాలి

ఓటరు నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బూత్ ఇన్‌చార్జీలు, పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. దొంగ ఓట్లు నమోదుకాకుండా అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదు:**


**ధర్మారెడ్డి**

సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్‌కు లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నలు లేవనెత్తిన నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పరకాల అభివృద్ధి నిలిచిపోయిందని, టెక్స్ టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులపై కాంగ్రెస్ పెత్తనం చెలాయిస్తోందని విమర్శించారు. పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, ఆరూరి రమేష్, గండ్ర వెంకటరమణారెడ్డితోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 10,922 కేసుల పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వీటి ద్వారా 10,922 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 1 కోటి 17 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన వెల్లడించారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1880, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు-2864, ఈ పెట్టి కేసులు -201, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్




వెహికల్ చట్టం కేసులు-5977, సైబర్ కేసులు -197 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన రూ.1,17,95,706 బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజా మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు. లోక్ అదాలత్ సద్వినియోగానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాపై లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

**తప్పు నిరూపిస్తే దేనికైనా సిద్ధం**

**మైలారం ఉపసర్పంచ్ కుమారస్వామి ఆరోపణలపై సర్పంచ్ భర్త భూతం తిరుపతి కౌంటర్**

అక్షర దర్బార్, శాయంపేట: తనపై రాజకీయ కక్షతో కొందరు లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని మైలారం గ్రామ సర్పంచ్ భర్త భూతం తిరుపతి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ.. మైలారం గ్రామ ఉపసర్పంచ్ మసికే కుమారస్వామి కావాలనే గ్రామాభివృద్ధి పనులకు నిరంతరం అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కొన్ని పత్రికల ద్వారా ఆయన తనపై చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమన్నారు. గ్రామపంచాయతీ పాలనకు, రైతుల వ్యక్తిగత సమస్యలకు ఎలాంటి సంబంధం లేదని, రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సంబంధం లేని విషయాలతో అమాయక రైతులకు ముడి పెట్టవద్దని, గతంలో జరిగిన వివాదాలకు తమకు ఎలాంటి సంబంధం లేదని తిరుపతి స్పష్టం చేశారు.

# గంగారం మండల నిరుపేదల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ స్నేహ శబరిష్‌తో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్**

అక్షర దర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని నిరుపేద కుటుంబాల సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై హైదరాబాద్ నుండి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మరియు సంబంధిత అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరుపేద కుటుంబాల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలిపారు. అందులో భాగంగానే గంగారం మండలంలోని పన్నెండు గ్రామపంచాయతీల పరిధిలో గుర్తించిన ఏడు వందల తొంభై ఒక్క నిరుపేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక బృందాల బలోపేతం, పిల్లల విద్య, ఆరోగ్యం, పింఛన్లు మరియు ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ పథకాల నిధుల కేటాయింపు కోసం క్షేత్రస్థాయి అధికారులు పూర్తి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



# దూసుకొచ్చిన మృత్యువు

- బొగ్గు లారీ ఢీకొని డీటీఓ వెంకన్న మృతి
- అతివేగం, నిర్లక్ష్యం కారణమని అధికారుల వెల్లడి
- ఓవర్ లోడ్ కూడా కారణమని ఆరోపణలు
- వెంకన్న మృతి ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం
- విచారణకు ఆదేశాలు..
- విచారణ అధికారిగా చంద్రశేఖర్ గౌడ్
- డీటీఓ దుర్మరణంతో విషాదం.. ప్రముఖుల నివాళులు



అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్

విధి నిర్వహణలో ఉన్న భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) ఎం వెంకన్న దుర్మరణం చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. భూపాలపల్లి– పరకాల ప్రధాన రహదారిపై గణపురం మండలం చెల్పూర్ వద్ద ఉన్న ఆర్టీఓ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అతివేగంగా వచ్చిన బొగ్గు టిప్పర్ లారీ ఢీకొనడంతో డీటీఓ వెంకన్న సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే రవాణా శాఖ సిబ్బంది స్పందించి మృతదేహాన్ని భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల డీటీవో వెంకన్న నడుముపై నుండి వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన గణపురం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

డీటీఓ వెంకన్న మృతి చెందిన సంఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా రవాణా శాఖలోని ఉన్నతాధికారి చంద్రశేఖర్ గౌడ్ ను నియమించింది.



### ఉన్నతాధికారుల స్పందన

ఈ ఘటనపై భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ స్పందిస్తూ, డీటీవో వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరిపి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. భూపాలపల్లి డీటీవో వెంకన్న మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంకన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని ప్రకటించారు.

### 20 రోజుల క్రితమే బదిలీపై..

కాగా, డీటీవో వెంకన్న మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన 2012 బ్యాచ్ రవాణా శాఖ అధికారిగా ఉద్యోగంలో చేరారు. అంచలంచెలుగా ఎదుగుతూ జగిత్యాల జిల్లా కేంద్రం నుండి కేవలం 20 రోజుల క్రితమే భూపాలపల్లికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది.

### ప్రతిపక్షాల ఆరోపణలు

జగిత్యాలలో ఇసుక మాఫియాను అరికట్టడంలో కీలకపాత్ర పోషించారని, కావాలనే ఆయనను జగిత్యాల నుంచి తప్పించి భూపాలపల్లికి బదిలీపై పంపారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక ఉన్న అన్ని కోణాలను వెలికితీయాలని ఆయన కోరారు.

### స్వగ్రామంలో విషాదం

వెంకన్న స్వగ్రామమైన మరిపెడ బంగ్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. డీటీవో వెంకన్న ఆకస్మిక మృతితో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విషాదం నెలకొంది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. లారీ డ్రైవర్‌ను గణపురం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ వేగవంతం చేశారు.

# వెంకన్న మృతి తీరని లోటు

- డీటీఓ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి.. పార్థివ దేహానికి ప్రముఖుల నివాళులు
- పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పరామర్శ
- బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్న మంత్రి

అక్షరదర్బార్, హనుమకొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రవాణా శాఖ అధికారి (ఎంవీఐ) వెంకన్న మృతి చెందడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హనుమకొండలోని వెంకన్న నివాసానికి చేరుకున్న మంత్రి, పీసీసీ చీఫ్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎంవీఐ వెంకన్న అకాల మరణం రవాణా శాఖకు తీరని లోటన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



### శవ రాజకీయాలు వద్దు..

ప్రమాదంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తిప్పికొట్టారు. "ఇది శవ రాజకీయాలు చేసే సందర్భం కాదు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉంది. గత ప్రభుత్వ హయాంలో నేరెళ్ల ఘటనలో ఇసుక లారీల కింద పడి మరణించిన వారి శవాలు కూడా దొరకకుండా చేశారు, బాధితులను జీవితానికి పనికిరాకుండా హింసించారు. అప్పట్లో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ వస్తే జైలుకు కూడా పోనివ్వని పరిస్థితి ఉండేది. కానీ మా ప్రభుత్వం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతోంది" అని స్పష్టం చేశారు.

### రవాణా శాఖలో ఎన్ఫోర్స్‌మెంట్ పెంపు

రాష్ట్రవ్యాప్తంగా రవాణా నిబంధనలు ఉల్లంఘించే వారిపై, ఓవర్ లోడ్, ఇల్లీగల్ రవాణాపై ఎన్ఫోర్స్‌మెంట్ నిఘాను బలోపేతం చేశామని మంత్రి వివరించారు. ఇందులో భాగంగానే రవాణా శాఖ చెక్ పోస్టులను ఎత్తివేసి ప్రత్యేక స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




# డీటీఓ మృతి పట్ల సంతాపం

## నల్ల బ్యాడ్జీలతో నివాళులర్పించిన ఆర్టీఓ ఉద్యోగులు

అక్షరదర్బార్, హనుమకొండ: భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) వెంకన్న అకాల మరణం పట్ల హనుమకొండ ఆర్టీఓ కార్యాలయ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి తమ సంతాపాన్ని తెలియజేశారు. కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డీటీఓ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, డీటీఓగా ఆయన సేవలు ఎంతో ప్రశంసనీయమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారిని కోల్పోవడం రవాణా శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ప్రమాదంపై విచారణకు ఆదేశాలు

## విచారణ అధికారిగా చంద్రశేఖర్ గౌడ్ నియామకం

## డీటీఓ వెంకన్న మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం సీరియస్

అక్షరదర్బార్, చెల్పూర్: భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఎం వెంకన్న మృతి చెందిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ సోమవారం జారీ చేసిన జీఓ ప్రకారం సోమవారం ఉదయం సుమారు 9:30 గంటలకు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో ఎం. వెంకన్న అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొంది. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించినట్లు తెలిపింది. ప్రమాదానికి దారితీసిన కారణాలు, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక విచారణను ఏర్పాటు చేసింది. విచారణ అధికారిగా రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (రోడ్ సేఫ్టీ సెల్) ఎం చంద్రశేఖర్ గౌడ్‌ను నియమించింది. విచారణలో భాగంగా ప్రమాదానికి గల కారణాలను గుర్తించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫీల్డ్ స్థాయి అమలు విధానాలు, భద్రతా పరికరాలు, వాహనాల తనిఖీలు, స్వాధీనం ప్రక్రియలకు సంబంధించిన ప్రామాణిక విధానాలపై సూచనలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విచారణ నివేదికను వీలైనంత త్వరగా రవాణా కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనపై తదుపరి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రవాణా కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

# చర్చకు రమ్మని.. బీఆర్ఎస్ నేతలు పారిపోయారు

అక్షరదర్బార్, ములుగు : మంత్రి సీతక్కపై నిరాధార ఆరోపణలు చేస్తూ, బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరిన బీఆర్ఎస్ నాయకులు తీరా చర్చా సమయానికి రాకుండా తప్పించుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించారు. బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను స్వీకరిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ములుగు గాంధీ చౌక్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడారంలో చర్చకు రమ్మని పిలిచి బీఆర్ఎస్ నేతలు రాలేదని, ఇప్పుడు ములుగులో సిద్ధంగా ఉన్నా పారిపోయారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన వైఫల్యాలపై సమాధానం చెప్పలేకనే చర్చకు మొహం చాటేశారని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.